క్లుప్తంగా

పీఎన్ఆర్ పర్యటన

కొడంగల్: నియోజకవర్గ పరిధి గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా కొడంగల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

స్థానికేతరుడికి టిక్కెట్టా?

ధారూరు: 'కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి వరంగల్ జిల్లా వాసి. ఆయన చేవెళ్ల ఎంపీగా పోటీ చేయడం తెలంగాణ ఆకాంక్షకు విరుద్ధం ' అని బీజేపీ కోఆర్డినేటర్ వడ్లనందు అన్నారు. గురువారం ఇంటింటి ప్రచారం అనంతరం ఆయన మాట్లాడారు. 610 జీఓ ప్రకారం స్థానికులకే టికెట్ ఇవ్వాలన్న నిబంధనలు బేఖాతర్ అయ్యాయని, రంజిత్‌రెడ్డి ఇక్కడ పోటిచేసే హక్కులేదన్నారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఏం చెప్పదలిచారని ప్రశ్నించారు. చేవెళ్ల గడ్డమీది మీకు ఎక్కడా మెజారిటీ రాదని, వికారాబాద్ నుంచి 30 వేల మెజారిటీని బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి తీసుకువస్తామని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి నందు వెల్లడించారు.

దళారులను ఆశ్రయించవద్దు



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఈఓ

దౌల్తాబాద్: మండల పరిధి దౌల్తాబాద్, అంతారం గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ సీఈఓ అనంతయ్య మాట్లాడారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా గిట్టుబాటు ధరకు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. వడ్లను కల్లాల దగ్గర ఆరబెట్టుకుని, 17శాతం తేమ ఉన్న ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మంజుల, సంఘం చైర్మన్ వెంకట్‌రెడ్డి, డైరెక్టర్లు నర్సింలు, ఆశప్ప, మొగులప్ప, మాజీ సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

షాద్‌నగర్‌రూరల్: ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకొని, సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి రమేశ్ అన్నారు. బండారి రాజయ్య-లక్ష్మమ్మ సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం అంబలి కేంద్రం, చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రమేశ్ ప్రారంభించారు. గండె సురేశ్, రవీందర్‌రెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, ఉప్పల వెంకటేశ్, వెంకటేశ్‌గుప్తా తదితరులు ఉన్నారు.

బీజేపీకి ఓటేస్తే రిజర్వేషన్లు రద్దు



యాలాల: హాజీపూర్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు



అనంతగిరి: కన్యలాల్‌బాగ్‌లో..

- వలసలు అరికట్టింది కాంగ్రెస్సే..
- పేదల పార్టీని ఆదరించండి
- చేతి గుర్తుకు ఓటేసి, వంశీచంద్, రంజిత్‌రెడ్డిని గెలిపించండి
- ఇంటింటి ప్రచారంలో హస్తం శ్రేణులు

ధారూరు: 'బీజేపీకి ఓటు వేస్తే.. రిజర్వేషన్లు రద్దవుతాయి. తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి, రాహుల్ గాంధీని ప్రధాని పీఠం ఎక్కించాలి. అప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధిలో పరుగులు తీస్తుంది' అని కాంగ్రెస్ శ్రేణులు పిలుపునిచ్చారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఆ పార్టీ నాయకుడు మహ్మద్ బాబాఖాన్ తదితరులు గురువారం వ్యవసాయ పొలాల్లో పనిచేస్తున్న కూలీల వద్దకు వెళ్లి, ప్రచారం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. అనంతరం మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, కేంద్రంలోనూ హస్తం కొలువుదీరితే.. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందడంతో పాటు, నిరుద్యోగ సమస్య తీరుతుందని పేర్కొన్నారు. అందుకు హస్తం గుర్తుకు ఓటు వేసి, పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలిపించాలని కోరారు. ఇందులో పార్టీ గ్రామ అధ్యక్షుడు కల్వ కిరణ్‌కుమార్, నాయకులు కమ్మరి రవీందర్, తిరుపతిగారి మల్లేశ్, బోయిని అంజయ్య, లింగనపల్లి అశోక్ ఉన్నారు.

భారీ మెజార్టీ ఖాయం

యాలాల: బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు విశ్వసించడం లేదని, పేదల పార్టీ అయిన కాంగ్రెస్‌కు ప్రజలు నీరాజనం పడుతున్నారని సొసైటీ చైర్మన్, పార్టీ సీనియర్ నాయకుడు గుర్రాల సురేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధి సంగెంకుర్దు, హాజీపూర్, కిష్టాపూర్, జక్కేపల్లి తదితర గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గుర్రాల మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఇచ్చిన గ్యారంటీ పథకాలను దశలవారీగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఆగస్టు 15వ తేదీలోగా రైతులకు రూ.2లక్షల పంట రుణాలను ప్రభుత్వం మాఫీ చేస్తుందని తెలిపారు. కేంద్రంలోనూ కాంగ్రెస్ సర్కారు ఏర్పడితే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. పార్లమెంటు ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి, పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఇందులో పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు హన్మంతు, మహిపాల్ తదితరులు ఉన్నారు.

ఉపాధి కల్పించింది కాంగ్రెస్సే..

మోమిన్‌పేట: కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరాలంటే.. ఎంపీ ఎన్నికలలో గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాలని పార్టీ సీనియర్ నాయకుడు సురేందర్ కోరారు. మండల పరిధి దుర్గంచెర్వు గ్రామంలో ఎంపీ అభ్యర్థికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టి, నిరుపేదలకు ఉపాధి కల్పించి, వలసలను అరికట్టింది కాంగ్రెస్ పార్టేనని గుర్తు చేశారు. పేదల పార్టీకి అండగా నిలిచి, చేతిగుర్తుకు ఓటు వేసి, రంజిత్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ఇందులో మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య, నాయకులు అమరేందర్‌రెడ్డి, సుభాష్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

వంశీ గెలుపునకు కృషి

దౌల్తాబాద్: పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి, కాంగ్రెస్ పాలమూరు ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రావు కోరారు. మండల పరిధి బాలంపేట, సురాయిపల్లి, దౌల్తాబాద్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఉపాధి పనులు చేస్తున్న ప్రదేశాలకు వెళ్లి, కూలీలతో మాట్లాడారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే.. పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఇందులో నాయకులు వెంకట్‌రెడ్డి, వీరన్న ఉన్నారు.

ప్రధానిని చేయడమే లక్ష్యం

అనంతగిరి: రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధి కన్యలాల్‌బాగ్‌లో ఆ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేశారు. పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు, మేనిఫెస్టో గురించి ఓటర్లకు వివరించారు. అనంతరం సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పార్టీ కట్టుబడుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందని, కేంద్రంలోనూ ఉంటే దేశంతో పాటు, తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఇందులో పీసీసీ ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ మధుకర్, మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్‌కుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ముత్తాహర్ షరీఫ్, సీనియర్ నాయకులు ప్రవీణ్‌కుమార్, వసంత్‌కుమార్, రెడ్యా నాయక్, వెంకట్‌రెడ్డి, మల్లికార్జున్‌గౌడ్, రాజ్‌కుమార్, బాదం అశోక్, పల్లవి, సర్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పలువురి చేరిక

బంట్వారం: మండల కేంద్రం కోట్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సమ్మయ్య.. తాండూరులోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఇందులో పార్టీ నాయకులు జ్ఞానేశ్వర్, సంగయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు

కుల్కచర్ల: కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసేందుకు కృషి చేస్తుందని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బడుగు బలహీనవర్గాల ఉన్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యమని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి, కేంద్రంలో అధికారం చేపట్టనుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఇందులో ఎంపీటీసీ ఆనందం, బ్లాక్ బి అధ్యక్షుడు భరత్ కుమార్, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, నాయకులు వెంకటయ్య, రాంచంద్రయ్య, జాఫర్, రాములు, లింగంగారి రాములు, భాను, మాలె వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆ పార్టీలతో అభివృద్ధి శూన్యం



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తాండూరు టౌన్: కాంగ్రెస్, బీజేపీలతో అభివృద్ధి శూన్యమని గులాబీ శ్రేణులు అన్నారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా గురువారం పట్టణంలోని 6వ వార్డులో క్లస్టర్ ఇన్‌చార్జి శ్రీనివాస చారి ఆధ్వర్యంలో వార్డు అధ్యక్షుడు గోపాల్, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమయిందని ఆరోపించారు. పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి, కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరారు.

బీసీ బిడ్డకు మద్దతుగా నిలుద్దాం



ప్రచారం చేస్తున్న గులాబీ శ్రేణులు

కుల్కచర్ల: బీసీ బిడ్డకు మద్దతుగా నిలుద్దామని బీఆర్ఎస్ చౌడాపూర్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం చౌడాపూర్ మండల కేంద్రంలో గులాబీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్‌కు అవకాశం రావడం సంతోషకరమన్నారు. కేంద్రంలో తెలంగాణ వాదాన్ని వినిపించాలంటే పార్టీ నుంచి ఎంపీలు గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందులో పార్టీ మండల నాయకులు పాల నర్సింలు, మాసయ్య ముదిరాజ్, అశోక్, ముబీన్, కృష్ణయ్య, యాదయ్య, శ్రీశైలం, రాజు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మతం పేరుతో రాజకీయం



ప్రచారం చేస్తున్న నాయకులు

పరిగి: దేశ ప్రజలు బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతో ఉన్నారని, కాంగ్రెస్ పాలనను కోరుకుంటున్నారని డీసీసీ ప్రధాన కార్యదర్శి హన్మంతు ముదిరాజ్ అన్నారు. పట్టణ కేంద్రంలో ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం హన్మంతు మాట్లాడారు. పదేళ్ల కాలంలో బీజేపీ.. ప్రజలకు చేసిందేమీ లేదని, మతాన్ని అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్న ఆ పార్టీని బొందపెట్టాలని పిలుపునిచ్చారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని, లోక్‌సభ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటువేసి, పార్టీని గెలిపించాలని కోరారు. ఇందులో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి కృష్ణ, ఏ బ్లాక్ అధ్యక్షుడు పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

రంజిత్ విజయానికి కృషి



పార్టీలో చేరిన వారితో ఎంపీ, ఎమ్మెల్యే

తాండూరు రూరల్: పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎంపీ రంజిత్‌రెడ్డి సమక్షంలో ఉద్దాండపూర్ మాజీ సర్పంచ్ ఇరుగుపల్లి శివరాజ్‌తో పాటు మరో 50 మంది పార్టీలో చేరగా.. వారికి హస్తం కండువాలు కప్పి ఆహ్వానించారు. ఇందులో ఉత్తమ్‌చందు, ధారాసింగ్, వెంకట్‌రావు, కిరణ్‌కుమార్, సదర్ అబ్దుల్ ఖాదర్, అంబుజీరావులు ఉన్నారు.

భగీరథ నీరు వృథా

ధారూరు: మండల పరిధి తరిగోపుల గ్రామ సమీపంలోని మిషన్ భగీరథ పైప్‌లైన్ ఏయిర్ వాల్ నుంచి గురువారం తాగునీరు వృథాగా పోయింది. వాల్ మరమ్మతుకు గురైనా.. బాగుచేయకపోవడంతో నిరంతరం నీరు వృథా అవుతోందని స్థానికులు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి, నీటి వృథాను అరికట్టాలని ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



వృథాగా పోతున్న తాగునీరు

కళాకారులను ప్రోత్సహించండి

యాలాల: స్మార్ట్ ఫోన్ల కాలంలో వీధినాటకాలకు ప్రజాదరణ లభించడం సంతోషంగా ఉందని మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి మండల పరిధి హాజీపూర్‌లో ప్రదర్శించిన 'సతీ సావిత్రి' వీధి నాటకాన్ని ఆయన వీక్షించారు. అనంతరం మాట్లాడారు. అంతరించిపోతున్న కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. కళాకారులను ప్రోత్సహించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డిని మాజీ సర్పంచ్ ఒంగోని బాయి శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శ్రీశైల్ రెడ్డి, మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, మాజీ సర్పంచ్‌లు వెంకటయ్య, అరవింద్‌రెడ్డి, నాయకులు కృష్ణకుమార్, రవికుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, మల్లేశం తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

మోదీతోనే దేశం సుభిక్షం

- ప్రజాసంక్షేమమే ప్రధాని ధ్యేయం
- ప్రజాదరణ పొందుతున్న బీజేపీ
- ఇంటింటి ప్రచారంలో కమలనాథులు



మోమిన్‌పేట: పార్టీలో చేరిన వారితో బీజేపీ నాయకులు



కుల్క చర్ల: ఉపాధికూలీలతో మాట్లాడుతున్న ప్రహ్లాదరావు



ధారూరు: కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న పార్టీ శ్రేణులు

ధారూరు: దేశం సుభిక్షంగా ఉండాలన్నా, దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లకుండా చూడాలన్నా.. ప్రధానిగా మోదీ మరోసారి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీజేపీ వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్లనందు స్పష్టం చేశారు. గురువారం మండల పరిధి అంతారం కార్నర్ మీటింగ్, నాగారం బహిరంగ సమావేశంలో నందు ప్రసంగించారు. టెర్రరిస్టులు, ముష్కరుల పీచమణచిన ప్రధానిని దేశ ప్రజలు అభినందిస్తున్నారని పేర్కొన్నారు. ఇక చూడబోమని భావించిన రామాలయం నిర్మించి, దేశ ప్రజల మన్ననలు పొందడమే కాకుండా.. ప్రపంచ దేశాలు ఇటువైపు చూసేలా చేసిన ఘనత మోదీకే దక్కిందని వెల్లడించారు. పార్టీ నియోజకవర్గ ఎస్టీ ఇన్‌చార్జి రాజునాయక్ మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న మోదీని ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటువేసి, పార్టీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించి, చేవెళ్లను మోదీకి కానుకగా ఇవ్వాలని కోరారు. ఇందులో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వివేకానందరెడ్డి, మండల అధ్యక్షుడు రమేశ్, సీనియర్ నాయకుడు పండుగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్‌గౌడ్, ఒండాపూర్‌కలాన్ మాజీ సర్పంచ్ పరమేశ్, నాయకులు నరేందర్‌రెడ్డి, వైద్యనాథ్, విజయలక్ష్మి, సాయిగౌడ్ పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా చేరికలు..

మోమిన్‌పేట: ప్రధాని నరేంద్ర మోదీ పరిపాలనకు ఆకర్షితులై స్వచ్ఛందంగా ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరుతున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. మండల పరిధి మేకవనంపల్లి, ఎన్కేపల్లి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు పలువురు బీజేపీ జిల్లా నాయకుడు మాధవరెడ్డి సమక్షంలో కాషాయం కండువా కప్పుకున్నారు. అనంతరం పలువురు మాట్లాడారు. మోదీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధిలో పరుగులు తీస్తోందని, మరోసారి ఆయన్ను ప్రధానిగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. అందుకోసం కమలం గుర్తుకు ఓటు వేసి, పార్టీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఇందులో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్‌రెడ్డి, కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, లీగల సెల్ కన్వీనర్ రమేశ్ ముదిరాజ్, మైపాల్‌రెడ్డి, పాండు, నాగరాజు, దినేశ్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశం పాల్గొన్నారు.

మోదీతోనే రక్షణ

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతోనే దేశానికి రక్ష అని బీజేపీ నాయకులు అన్నారు. మండల పరిధి మేకవనంపల్లిలో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. అనుక్షణం దేశ రక్షణతో పాటు, ప్రజా సేవలో సేదతీరుతున్న మోదీని మరోసారి ప్రధానిగా ఎన్నుకోవాలన్నారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

పలువురి చేరిక

బంట్వారం: కోట్‌పల్లి మండల పరిధి కంకణాలపల్లి గ్రామానికి చెందిన పులువురు యువకులు గురువారం వికారాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తనయుడు విశ్వజిత్‌రెడ్డి సమక్షంలో కాషాయ కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి మాట్లాడారు. పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇందులో పార్టీ నాయకులు వడ్ల నందు, శ్రీనివాస్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, రాములు, రాజు పాల్గొన్నారు.

'ఉపాధి' చూపిస్తున్నది కేంద్రమే

బొంరాస్‌పేట: నిరుపేద కూలీ బతుకుల్లో ఉపాధి చూపి, వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నది కేంద్ర ప్రభుత్వమేనని బీజేపీ మండల అధ్యక్షుడు సీహెచ్ నర్సింలు అన్నారు. మండల పరిధి తుంకిమెట్లలో ఉపాధిహామీ పథకం కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ పాలమూరు అభ్యర్థి డీకే అరుణకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

అందరినోట మోదీ మాట..

అనంతగిరి: ప్రతి ఒక్కరూ మోదీకి అండగా నిలుస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివరాజు అన్నారు. వికారాబాద్‌లో పలు వార్డుల్లో కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ సారి తప్పకుండా చేవెళ్ల ఎంపీ స్థానాన్ని భారీ మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తంచేశారు. దేశం అభివృద్ధి దిశగా, సుభిక్షంగా ఉండాలంటే మోదీకి ఓటు వేయాలని కోరారు. ఇందులో పార్టీ పట్టణ అధ్యక్షుడు నరోత్తంరెడ్డి, రాష్ట్ర నాయకులు కేపీ రాజు, పోకల సతీష్ ఉన్నారు.

దస్తగిరిపేట్‌లో..

తాండూరు రూరల్: మండల పరిధి అంతారం అనుబంధ గ్రామం దస్తగిరిపేట్‌లో బీజేపీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఓబీసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి మాట్లాడారు. కమలం గుర్తుకు ఓటు వేసి, పార్టీ అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఇందులో నాయకులు యాదప్ప, కన్నారెడ్డి, రమేష్, రవిలు ఉన్నారు.

'కొండా' విజయం ఖాయం


పెద్దేముల్: లోక్‌సభ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేశ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండల పరిధి గోట్లపల్లి మాజీ సర్పంచ్ పద్మమ్మ తనయుడు శేఖర్ బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రమేశ్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా.. చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఇందులో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ సాగర్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు సందీప్‌కుమార్, రాంరెడ్డి, రమేష్, శ్రీను, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

సబ్బండ వర్గాలకు న్యాయం

కుల్కచర్ల: బీజేపీతోనే సబ్బండ వర్గాలకు మేలు చేకూరుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాదరావు అన్నారు. మండల పరిధి బండవెల్కిచర్ల గ్రామంలో ఉపాధిహామీ పనులు జరుగుతున్న ప్రదేశంలో ప్రచారం చేశారు. కేంద్ర ప్రభుత్వ పనితీరు గురించి కూలీలకు వివరించారు. అనంతరం కరణం మాట్లాడారు. హిందువులు ఎదురు చూసిన రామ మందిరం.. రూపుదిద్దుకోవడం, మైనార్టీ ఆడపడచుల గౌరవాన్ని కాపాడేందుకు త్రిపుల్ తలాక్ చట్టాన్ని తీసుకురావడం మోదీ నాయకత్వంలో జరిగిందన్నారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా కేంద్రం పనిచేస్తుందని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటువేసి, పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌ను గెలిపించి, చేవెళ్లను మోదీకి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఇందులో పార్టీ మహి ళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్యారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు మైపాల్, మండల అధ్యక్షుడు సురేష్, ప్రధాన కార్యదర్శులు హన్మంతు, నర్సింహరెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు మైపాల్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు వెంకటయ్య, నాయకులు అంజిలయ్య, శ్రీశైలం, బిచ్చయ్య, చంద్రలింగం ఉన్నారు.

'డీకే'ను గెలిపించాలి..

కొడంగల్: ప్రధానిగా మోదీ ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని కమలనాథులు అన్నారు. మున్సిపల్ పరిధి పలు వార్డుల్లో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి, పార్టీ పాలమూరు ఎంపీ అభ్యర్థి డీకే అరుణను గెలిపించాలని కోరారు. ఇందులో పార్టీ జిల్లా కార్యదర్శి సూరారం రాకేశ్, మున్సిపల్ అధ్యక్షుడు గంటి సర్వేశ్వర్, కార్యకర్తలు ఉన్నారు.



ప్రచారం చేస్తున్న కమలనాథులు

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



కొడంగల్: పార్టీలో చేరిన వారితో తిరుపతిరెడ్డి

కొడంగల్: దౌల్తాబాద్, బొంరాస్‌పేట మండలాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ శ్రేణులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరగా.. వారికి నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, నర్సింలు గౌడ్, వెంకట్‌రాములు గౌడ్ తదితరులు ఉన్నారు.

దౌల్తాబాద్‌లో..

దౌల్తాబాద్: మండల పరిధి ర్యాలగుట్టతండా పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ నరేందర్, మరో ఇద్దరు వార్డు మాజీ సభ్యులు నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇందులో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రావు, జిల్లా నాయకులు వెంకట్‌రెడ్డి, వీరన్న, నర్సింహారెడ్డి, దస్తప్ప ఉన్నారు.

ఆత్మ రక్షణకు కరాటే దోహదం



శిక్షణ ఇస్తున్న మాస్టర్ రాములు

దోమ: ఆత్మ రక్షణకు కరాటే దోహదపడుతుందని విశ్రాంత ఉపాధ్యాయుడు కేతకీలింగం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కరాటే మాస్టర్ రాములు ఆధ్వర్యంలో కరాటే శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు కరాటే అవసరమన్నారు. తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో పాత్రికేయుడు నర్సింలు, శిక్షకుడు ఉపేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బస్సు పునరుద్ధరణ

హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

నందిగామ: కరోనా నుంచి బంద్ అయిన షాద్‌నగర్-చేగూరు బస్సు ఎట్టకేలకు గురువారం పునరుద్ధరణ కావడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో బస్సును ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేసి కొంతమంది గ్రామస్తులు బస్సులో ప్రయాణం చేశారు. అనంతరం స్థానికులు మాట్లాడుతూ.. తమ గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యామన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో బస్సు మళ్లీ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. షాద్‌నగర్ నుంచి నందిగామ, అంతిరెడ్డి గూడ, నర్సప్పగూడ, చేగూరు, బండోనిగూడ, బుగ్గోనిగూడ గ్రామాలకు రోజుకు మూడు ట్రిప్పులు రాకపోకలు కొనసాగిస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగ నర్సింహాయాదవ్, ఎంపీటీసీ దేపల్లి కుమార్‌గౌడ్, బుగ్గ నర్సింహా, రవీందర్, కాట్న బాల్‌రాజ్, కృష్ణయ్య ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



బస్సుకు పూజలు చేస్తున్న గ్రామస్తులు